సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 09, జూలై 2024 పేజీలు - 8

# సూర్య కథనానికి స్పందన

## చందుపట్ల ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి సస్పెండ్

చివ్వెంల, మేజర్‌న్యూస్ : మండలంలోన బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి సస్పెండ్ అయ్యారు. డిఆర్డీ పిడి మధుసూధనరాజు ఆదేశాలతో ఈ నెల 4వ విధుల నుంచి తొలగించినట్లు ఎంపిడివో చక్రాల సంతోష్ కుమార్ వెల్లడించారు. ఉపాధి హామీ పనుల్లో పనికి వెళ్లని వారికి హాజర్లు వేస్తున్నారని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అప్పటి కలెక్టర్ వెంకట్రావు ఆదేశాలతో సూర్యాపేట జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ విచారణ చేపట్టారు. ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగాయని, రోజుకు పనికి వెళ్లని వారికి హైదరాబాద్‌లో, హుజూర్‌నగర్, కోదాడ, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారికి హాజరు వేసినట్లు రుజువు కావడంతో నివేదిక తయారు చేసి కలెక్టర్, పీడీకి అందజేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా తనిఖీ బృందానికి గతంలో జరిగిన పనులను చూపెడుతున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి ఈ నెల 4 నుంచి విధుల్లో లేరని ఎంపిడివో పేర్కొన్నారు.

# ట్రామకేర్ సెంటర్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించేందుకు ఏడిపి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయని, అలాంటి సమయంలో వారికి తక్షణ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి పంపించేందుకు ముందుగా

మిగతా 3లో

# పురుషులతో సమానంగా మహిళలు చదువుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

## రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



సోమవారం ఆయన నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "భేటి బచావో భేటి పడావో " కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలికలు చదువుకున్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని, అందువల్ల ఆడపిల్లలను, మహిళలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రత్యేకించి బాలికలకు, మహిళలకు కల్పించాల్సిన హక్కులను వారు పొందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. చదువుతోపాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు వారి హక్కుల పట్ల విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ట్రాన్స్ జెండర్ల సమక్షంలో భాగంగా ఢిల్లీలో సైతం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆర్ అండ్ బి సెక్రటరీ దాసిర హరిచందన మాట్లాడుతూ తాను నల్గొండ కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అనేక మంది ట్రాన్స్‌జెండర్‌లు భిక్షాటన చేస్తూ ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు లేక ఇబ్బంది పడేవారని, వారి కాళ్లమీద వారే నిలబడేలాగా వారికి శిక్షణ ఇప్పించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 179 మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా, వారిలో 110 మందికి శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి చర్యలు తీసుకోవడం సంతోషమని, వారికి ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇచ్చే ప్రైవేటు ప్రభుత్వ సెక్టార్లలో ఉపాధి కల్పించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు.

మిగతా 3లో

# సినీ నటి మంచు లక్ష్మితో కలసి స్మార్ట్ క్లాస్ రూం ప్రారంభించిన ఎమ్మెల్యే






భువనగిరి, మేజర్‌న్యూస్ : టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఫౌంగర్ మంచు లక్ష్మితో కలసి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే, భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్ని స్మార్ట్ క్లాస్ రూమును ప్రారంబించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాటలాడుతు యాదాద్రిభువనగిరి జిల్లాలో ఈ ఒక్క రోజే టీచ్ ఫర్ చేంజ్, క్లౌడ్ 4సి స్వచ్ఛంద సంస్థలు కలసి 33 ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూములను ప్రారంబించడం అభినందనీయం అని అన్నారు. సమాజంలోని ప్రభుత్వ పాఠశాలలో వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కొనియాడినారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొల్పాన్న వారి ఆశయం, సంకల్పం గొప్పదని తెల్పారుజఅదేవిదంగా మన జిల్లాలో మరో 100 పాఠశాలలో ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చినందుకు, భువనగిరి పట్టణంలోని బగాయత్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం అబినందనీయం అని అన్నారు.గతంలో చిన్న చిన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి గొప్ప వారు అయిన వారు ఎంతో మంది కలరని తెల్పారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడ అన్ని ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాల మౌళిక వసతులను కల్పిస్తున్నదని తెల్పారు. అదేవిదంగా జిల్లాలోని అన్ని గ్రామాల నుండి విద్యార్థులు పాఠశాలలకు పోవు విధంగా బస్ రూటులను ఏర్పాటు చేస్తున్న తెల్పారు. సిఎస్ఆర్ కింద కంపెనీల నుండి దాతల నుండి కూడ సహకారం తీసుకుని

మిగతా 3లో






# ప్రభుత్వం హాస్పిటల్‌లో డాక్టర్, నర్స్ పోస్టు నింపాలి

## పాలడుగు ప్రభావతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ దావాఖానాలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలి ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు నర్స్ పోస్టులు స్వీపర్ పోస్టులను భర్తీ చేయాలి కనీస మంచినీటి సౌకర్యం మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు ఈరోజు నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఐద్వా జిల్లా కమిటీగా జిల్లాలోని ప్రభుత్వ దావఖానాలలో స్థితిగతులపై 15 రోజులు ఆయా దావఖానాలను సందర్శించి, సర్వే నిర్వహించడం జరిగింది. మా దృష్టికి వచ్చిన సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నామనీ ప్రధానమైన అంశం ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాలను మెరుగు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ దావాఖానాలో వికలాంగులకు వృద్ధులకు ఓపి సపరేటు గా ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీల వార్డులో అదనపు డాక్టర్లను కేటాయించాలనీ రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. మంచినీటి సౌకర్యం విస్తృతపరిచి అదనంగా నీళ్ల ట్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. అదనంగా నర్సులను కేటాయించాలను ప్రభుత్వ దావఖానాలో ఫ్యాన్లు, ఏసీలు తలుపులు, కిటికీలు రిపేరు చేయించాలన్నారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలనీ తెలిపారు. కొంతమంది డాక్టర్లు, సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారు ఆ విధానాన్ని అరికట్టాలన్నారు. పర్మినెంట్ సూపరిండెంట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పానగల్ అర్బన్ హాస్పిటల్ మంధుల కొరతను తీర్చగలరు. గ్యాస్టిక్ మందుల కొరత ఉన్నది. మాన్యంచెలక కరెంట్ బిల్లు 20,000 పెండింగ్ ఉన్నది. అధేవిధంగా ఆసుపత్రికి సొంత భవనం నిర్మించాలన్నారు. ఈ క్రింద పేర్కొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నిడమనూర్ మేజర్ న్యూస్‌: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. నిడమనూరులోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సిపిఎం పార్టీ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సభకు ముఖ్యమంత్రిగా హాజరై ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినా గతం కంటే దేశంలో మోడీ చరిష్మా తగ్గిపోయిందన్నారు. ఎన్నికల ముందు బిజెపి స్వతంత్ర్యంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని గొప్పలకు పోయి ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కార్పోరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను దారాదత్తం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, బొగ్గు, రైల్వే లను ప్రైవేట్ పరం చేస్తూ ప్రభుత్వం తన బాధ్యత విస్మరించిందన్నారు. నిరుద్యోగం పెరిగిందని, పేదరికం ఆకలి చావులు నేటికి కొనసాగుతున్నాయని, రోజు రోజుకి రూపాయి విలువ పడిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీలపైన ప్రజల పక్షాన నిలబడి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ,




మరి శంకర్, మండల కార్యదర్శిలు కందుకూరి కోటేష్, దైద శ్రీను, దుబ్బ రామచంద్రయ్య, ఆకారపు నరేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు దైద జానకమ్మ, ఎస్ కే బషీర్, కోమండ్ల గురవయ్య, నల్లబోతు సోమయ్య, దంతాల నాగార్జున, కుంచెం శేఖర్, మణికంఠ చంద్రశేఖర్, కోదండ చరణ్ రాజ్ పాల్గొన్నారు.

# రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ధర్నా



భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో సోమవారం పిల్లాయిపల్లి నుండి జూలూరు వరకు రోడ్డు నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని నిరసిస్తూ పెద్దగూడెం గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మన్నె పద్మా రెడ్డి, కాసుల బాలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయములో చేపట్టిన నిర్మాణ పనులు ఆగిపోయాయని వారు తెలిపారు. వర్షాకాలం కావడంతో పూర్తిగా బురద మయమై గుంతలు ఏర్పడి ప్రతినిత్యం బైక్ పై వెళ్లే వారు ప్రమాదాలకు గురి అవుతున్నారని వారు తెలిపారు. వెంటనే పనులు చేపట్టి పూర్తిచేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరము ఎంపీడీవో భాస్కర్ గౌడ్ వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఎండి మగ్బుల్, దశరథ రెడ్డి, మన్నె రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యాదిరెడ్డి, యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని కట్ట భద్రమ్మ రాజిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వేరే గ్రామ పాఠశాలలకు వెళుతున్న ఉపాధ్యాయులను సోమవారం విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తోణుకునూరి సైదులు గౌడ్, కుంట పవన్ రెడ్డి, చూడి విజయరెడ్డి, శనిగల శ్రీనివాస్, మిరియాల ప్రవీణ్, పబ్బతి సుమన్, చూడి ఉపేందర్ రెడ్డి, అనంతరెడ్డి, పాపిరెడ్డి, పరుశరాములు, ప్రధానోపాధ్యాయులు నెల్సన్, ఉపాధ్యాయులు షాబుద్దీన్, రజిత, జయమ్మ, రజిత, ఝాన్సీ, అవిలయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వర్కర్స్‌కి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

## ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ళ గోపాల్

నూతనకల్, మేజర్‌న్యూస్ : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్‌కి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ళ గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం మిషన్ భగీరథ ప్లాంట్ ఇన్చార్జి శేఖర్ రెడ్డికి తమ సమస్యలను తెలియజేసి మాట్లాడారు. గత ఐదు నెలల నుండి మిషన్ భగీరథ సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ వర్కర్స్‌కి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు అనేక అవస్థలు పడుతున్నాయని తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని మిషన్ భగీరథలో పనిచేస్తున్న



కాంట్రాక్ట్ వర్కర్స్‌ను కాంట్రాక్టర్లు, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని దీనితో కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ధరలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను పెంచకుండా, శ్రమదోపిడికి పాల్పడుతున్నారని, కనీస వేతనం 27 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి 8000 నుండి 10000 లోపే వేతనాల చెల్లిస్తున్నారని, వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం, అధికారులు కాంట్రాక్టర్ల పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, గంట రామకృష్ణ, వెంకన్న, సతీష్, సైదులు, రాము, మహేష్, గురువయ్య, హరికృష్ణ పాల్గొన్నారు.

# ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో తడక రమేష్, సూరపల్లి రమేష్‌లకు ఘన సన్మానం



భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఇటీవల పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో గెలుపొందిన ప్రగతి యువజన సంఘ గౌరవ సలహాదారుడైన తడక రమేష్ చైర్మన్ గా, గౌరవ అధ్యక్షులు సూరపల్లి రమేష్ డైరెక్టర్ గా ఎన్నికైన నేపథ్యంలో వారిని సోమవారము ప్రగతి యవజన సంఘం భవనంలో సంఘం ఆధ్వర్యంలో గజమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘ గౌరవ సలహాదారులు సోమవరపు లక్ష్మీనారాయణ, అధ్యక్షులు ఎలగందుల నరసింహ, ఉపాధ్యక్షులు కొంగరి రాజు, ప్రధాన కార్యదర్శులు కడవేరు రామేశ్వర్, ఉపాధ్యక్షులు కూరపాటి నరేందర్, కోశాధికారి వేముల శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు వేముల రాజు, మహేష్, స్వామి, కృష్ణ, వేములశీను, నవీన్, రామకృష్ణ, సూరపల్లి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి విశేష స్పందన

## మొత్తం దరఖాస్తులు 91



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజావాణికి విశేష స్పందన వచ్చిందని ఎంపీడీవో సి.సుజాత అన్నారు. చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో వివిధ గ్రామాల నుంచి 91 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు రెవెన్యూ శాఖ, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ మీద ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తహిసిల్దార్ పి.విజయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదయ్య, ప్రశాంత్ ,మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



గరిడేపల్లి మేజర్‌న్యూస్ ః కాచవారి గూడెం గ్రామానికి చెందిన కోడి నాగరాజు రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. తన పొలం వద్ద వరి నారు పోయడానికి కొన్ని రోజుల క్రితం కరెంటు స్తంభానికి సగానికి విరగడంతో మళ్లీ దాని స్థానంలో కరెంటు కొత్త స్తంభం వేసి కరెంటు హైపవర్ స్తంభాలు కరెంటు క్రింద ఐదుగురు వైర్లు లాగుతుండగా అనుకోకుండా హైపవర్ కు కరెంటు వైర్ తగలడంతో ఒక రైతు అక్కడికక్కడే విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. మిగతా నలుగురు ప్రమాదం నుండి బయటపడ్డారు. మృతిచెందిన రైతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

# గంజాయి కేసులో ఏడుగురి అరెస్ట్



కోదాడ, మేజర్ న్యూస్ : గంజాయి తాగడం, విక్రయించడం చేస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ రాము తెలిపారు. సింహాద్రి అలియాస్ సందీప్, అరవింద్, సుజిత్, ఏసుబాబులు గంజాయి తాగడంతో పాటు ఒడిస్సాలో కొనుగోలు చేసుకొని అధిక ధరకు విక్రయిస్తుంటారు. వీరంతా కలిసి గోల్డెన్ సిటీ వెంచర్2 ఏరియాలో సింకోజు అఖిల్, గంటా మోసెస్, జిల్లెల రాంబాబు, శ్రీనాధ్, తాళ్లూరి సంజయ్‌లకు అమ్ముతుండగా పోలీసులు దాడులు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సుజిత్, ఏసుబాబులు పరారీలో ఉన్నట్లు వివరించారు. వీరి వద్ద రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. టౌన్ ఎస్సై రంజిత్‌రెడ్డి, సిబ్బంది బాల్తు శ్రీను, యల్లారెడ్డి, సతీష్, యాకూబ్, బుడిగ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా మహిళలు చదువుకున్నప్పుడే

# సమాజం అభివృద్ధి చెందుతుంది

(మొదటిపేజీ తరువాయి)

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ శిశు సంరక్షణ అందరి బాధ్యతని, ప్రత్యేకించి బాలికలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి సక్కుబాయి, చిట్యాల మున్సిలప్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎస్పిజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రామాకేర్ సెంటర్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

ట్రామ సెంటర్‌లో చికిత్సలు అందించేలా ఎకర స్థలంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల అభినందించారు. ట్రామా కేర్ సెంటర్‌కు మరో ఎకరం స్థలం కావాలని కోరగా, ఎకరం స్థలాన్ని ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని మంత్రి తెలిపారు. రోడ్డు భవనాల సెక్రటరీ దాసరి హరిచందన మాట్లాడుతూ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడేందుకు ట్రామా కేర్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, దీని ద్వారా 60 నుండి 70 శాతం ప్రాణాలును కాపాడవచ్చున్నారు. మంత్రి సహకారంతో 5 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఏడిపి సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. జిల్లా కలక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు వల్ల రోడ్డు ప్రమాదానికి గురైన వారికి ప్రథమ చికిత్స అందించి హాస్పిటల్‌కు పంపించడం వల్ల ఎక్కువ మందిని బతికించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు. మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, టెర్మినస్ ఎండి ఎస్‌పి రెడ్డి, ఏడిపి సంస్థ ఎండి విజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూదాన్‌పోచంపల్లిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం

## స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో కోర్సుల పరిశీలన





భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఏడుగురు ట్రైని ఐఏఎస్ అధికారులు బృందం సోమవారం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం గ్రామం లో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ఇంచార్జ్ డైరెక్టర్ లక్ష్మి వీరికి సంస్థ సంబంధించిన విషయాలను వివరించారు. అనంతరం గ్రామీణ ప్రాంత యువతీ, యువకులకు అందిస్తున్న శిక్షణ, ఉపాధి కల్పిస్తున్న తీరుపై సంబంధించిన వివరాలను తెలిపారు. అనంతరం పురపాలక కేంద్రంలోని కళా పునర్వి హ్యాండ్లూమ్ యూనిట్, చేనేత సహకార సంఘం, టూరిజం పార్క్‌లోని చేనేత మ్యూజియంను సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు పనితీరు ఉపాధి కల్పనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అసిస్టెంట్ కలెక్టర్లుగా నూతనంగా అలాట్మెంట్ అయినా ఏడుగురు అధికారులు తెలంగాణ సందర్శిస్తున్నారని ప్రజల జీవనస్థితిగతులు తెలుసుకోవడా నికి ఇక్కడ పొందుతున్న స్వయం ఉపాధి సంబంధించిన వివరాలు సేకరించడానికి వచ్చారని వారు తెలిపారు. వచ్చిన ఐఏఎస్ అధికారులు ఎం.ఉమా హరిత వికారాబాద్, అజ్మీర్ సంకేత్ కుమార్ నిజాంబాద్, గిరిమ నారుల నారాయణపేట, అభిజ్ఞ మాలవ్య అదిలాబాద్, అజయ్ యాదవ్ కరీంనగర్, మనోజ్ సంగారెడ్డి, మరినాల శ్రీశాంత్ ఖమ్మం అధికారులు ఉన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, రీజినల్ ట్రైనీ మేనేజర్ వెంకటేష్, తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, వెంకట్ రెడ్డి, ఎస్ఆర్‌టిఆర్ఐ అధ్యాపకులు విహారి ఉన్నారు.

# సినీ నటి మంచు లక్ష్మితో కలసి స్మార్ట్ క్లాస్ రూం ప్రారంభించిన ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరుస్తామని తెల్పారు.దివీస్ కంపెని సహకారంతో 40 వాటర్ ఫీల్టర్లను ఏర్పాటు చేయడం జరిగినదని తెల్పారు. బాత్ రూంయులు, ప్రహరి గోడలు లేని ప్రభుత్వ పాఠశాలలు ఉండ కూడదు అని, ప్రభుత్వ పాఠశాలలో బాగా చదువుకుని మంచిగా జీవితంలో రాణించాలని అభిలషించారు.అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే మాటలాడుతు ఈ సంస్దలు గత రెండు సంవత్సరాలుగా జిల్లా 90 పాఠశాలలో స్మార్ట్ క్లాస్‌లు ప్రారంబించాయని,పిల్లల భవిష్యత్ కోసం డిజిటల్ విద్యను అందించడం అభినందనీయం అని తెల్పారు. చదువును వీడియో రూపంలో పిల్లలకు అందించడం వారు దానిని సులువుగా అర్దం చేసుకుంటారని తెల్పారు.ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమీటిల ద్వార మౌళిక సౌకర్యాలు కల్పించడం,విద్యార్దులకు ఎకరూప దుస్తులు ,నోటు బుక్స్ ఉచితంగా అందించడం జరుగుతుందని తెల్పారు.సినీ నటి మంచు లక్ష్మి మాటలాడుతు యాదాద్రిభువనగిరి జిల్లాలో సోమవారం 33 స్మార్ట్ క్లాస్ రూములు ప్రారంబించుకుంటున్నామని,బేస్ లైన్,ఎండ్ లైన్,మిడ్ లైన్ పద్దతిలో డిజిటల్ భోదన జరుగుతుందని,స్మార్ట్ క్లాస్ రూములో స్మార్ట్ టివి,పెయింట్ వర్క్స్,లోలైన్ టెబుల్స్,ఇడియో విజవల్ కరికులమ్ అందిస్తామని,ఇందుకోసం ఉపాధ్యాయులకు శిక్షణ కూడ ఇస్తామని తెల్పారు.ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులకు తేడా ఉండకుడదనే మా లక్ష్యం అని తెల్పారు.విద్యకు అధిక ప్రాముఖ్య ఇవ్వాలని,పిల్లలు బాగా చదివి పైకొ రావాలని కోరారు.క్లౌడ్ 4సి స్వచ్చంద సంస్ద సిఇఓ శ్రీధర్ రెడ్డి మాటలాడుతు జిల్లాలో మరో 100 ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూములను ప్రారంబిస్తామని తెల్పారు.ఈ సమావేశంలో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ గంగాధర్,మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరధ,జిల్లా విధ్యాశాఖ అధికారి నారాయణరెడ్డి,మండల ఎడ్యుకేషన్ అధికారి నాగవర్దన్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమీటి చైర్మన్ భారతమ్మ,తదితరులు పాల్గోన్నారు.

# తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామం పరిధిలో వ్యవసాయ భూమిలో కొందరు దౌర్జన్యంగా ప్రవేశించి హద్దురాలను తొలగించారని, పాలేరు పై దుర్భాషలాడి కొట్టేందుకు ప్రయత్నించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డికి సోమవారం చిలుముల కేశవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు వినతి పత్రం అందజేశారు. దేవుడి మాన్యం భూములు అని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకోవాలని ఆయన కోరారు. తన భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మమ్మల్ని భయభ్రాంతులను గురి చేస్తున్నారని తప్పుడు సమాచారంతో అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు.

## మిర్యాలగూడ మున్సిపల్ ఆఫీస్, మార్కెట్ యార్డును

# ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

## మున్సిపాలిటీ ఆఫీస్‌లో బయోమెట్రిక్ ప్రవేశపెట్టాలని ఆదేశాలు

మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః సోమవారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం ఆకస్మికంగా పర్యటించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి సమయపాలన పాటించన ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్, ఉద్యోగులతో మాట్లాడుతూ మున్సిపాల్ కార్యాలయంలో రేపటి నుంచి బయోమెట్రిక్ పెట్టి ప్రతిఒక్కరి అటెండెన్స్ క్లియర్‌గా ఉండాలి అలాగే మున్సిపల్ ఉద్యోగులు అందరూ ఒక డ్రస్ కోడ్ మెయింటెన్ చేస్తూ ఆఫీసుకి వచ్చి ప్రజలతో స్నేహపూర్వకంగా వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని, రాబోయే ఆగస్టు 15, 78వ స్వాతంత్ర్య దినోత్సవం వరకు మిర్యాలగూడ పట్టణంలో పరిశుభ్రతతో పాటు మున్సిపల్ ఆఫీసులో కూడా మార్పులు ప్రజలు గ్రహించాలి అంటే అంత బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అని సూచించారు. సమయపాలన లేకపోయిన ప్రజల సమస్యల పట్ల సక్రమంగా స్పందించకపోయిన తక్షణమే కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసి ఇక్కడి బదిలీ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. దానితోపాటు మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మార్కెట్‌యార్డు ఉద్యోగులు ఎవరూ లేకపోవడంతో అక్కడి మార్కెట్ సెక్రటరీకి ఫోనా చేసి సిరియస్‌గా హెచ్చరించడం జరిగింది. మిర్యాలగూడ మార్కెట్ యార్డులో పనిచేసే ఉద్యోగుల లిస్ట్ వారి రిజిస్టర్ మార్కెట్ యార్డు పూర్తివివరాలు వెంటనే తీసుకొని క్యాంప్ కార్యాలయంకి రావాలని సూచించారు. ఉద్యోగులు ఎవ్వరు లేకుండా మార్కెట్ యార్డులో ఏం చేస్తున్నారు అని అక్కడి సిబ్బందితో సీరియర్ అయ్యారు.



# ఎమ్మార్వోకు వినతి అందజేత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని కవులు రైతులకు 15000 రైతు కూలీలకు 12,000 ఫసల్ బీమా యోజన అమలు చేయాలని రాష్ట్ర పార్టీ పిలుపు భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ శాఖ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గుండె నర్సింహులు కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి, భోనగిరి శ్యామ్, మందోజు నరేష్, అలేటి కర్ణ, పోకల రాము, బుచ్చిబాబు,సురేష్ ,అజయ్ విజయ్, హరికృష్ణ శతదితరులు పాల్గొన్నారు.

### పిఏసిఎస్ వంగపల్లి ద్వారా అందించే

# రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోగలరు

### మాజీ డిసిసిబి చైర్మన్, వంగపల్లి పిఏసిఎస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా మంజూరైన దీర్ఘకాలిక రుణాలను మాజీ డిసిసిబి చైర్మన్ మరియు పిఏసిఎస్ వంగపల్లి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. వారిలో చిన్న కందుకూరు గ్రామానికి చెందిన సుబ్బారు శ్రీనివాస్ డైరీ లోన్ 3,50,000 భీమ గాని ముబాలరాజు చిన్న కందుకూర్ డైరీ లోన్ 2,85,000 భీమగాని పార్వతమ్మ చిన్న కందుకూర్ డైరీ లోన్ 300000 వంగపల్లి శ్రీనివాస్ మోటకొండూర్ డైరీ లోన్ 300000 ఈ విధంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మొత్తం 12 లక్షల 35వేల రూపాయల చెక్కులను అందజేశారు. అదేవిధంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరూ పిఎస్ఎస్ వంగపల్లి ద్వారా లభించే రుణాలు మరియు సేవలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పి ఎస్ ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే మీసేవను కేటాయించాలి

### చైతన్య యువజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునిల్

చివ్వెంల మేజర్ న్యూస్ః మండల పరిధిలోని బండమీది చందుపట్ల గ్రామానికి వచ్చిన మీసేవకు అర్హులైన వారికి మాత్రమే కేటాయించాలని గ్రామ యువకులు మండల ఏపీఎం కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజే సిన చైతన్య



యువజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునీల్ మాట్లాడుతూ చందుపట్ల గ్రామంలో సంఘం బంధం, సమభావన సంఘంలో సభ్యురాలిగా ఉండి చదువుకున్నటువంటి యువతలు 200 పైగా ఉన్నారు. ఇప్పటివరకు గ్రామంలో నోటీసు బోర్డులో పెట్టలేదని ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో తెలియక యువతులు ఇబ్బందులు పడుతున్నారని అని అన్నారు. మీ సేవ పొందడానికి గ్రామంలో ఉన్న యువతులకు విద్యా అర్హతతో కూడిన ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో నిరుద్యోగ యువతులు ఉన్నందున వారికి కేటాయించాలి గాని ఏకపక్ష నిర్ణయాలతో కేటాయించకూడదని అన్నారు. సంఘంలో సభ్యులుగా లేనివారిని నియమిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేసి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రంమో గుద్దేటి మధుసూధన్, కోడి రవి, కేయ్యల రాజ్ కుమార్, లక్ష్మణ్, వాసు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# కస్టమర్లకు యునియన్ బ్యాంక్ ద్వారా మెరుగైన సేవలు అందిస్తాం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ సిబ్బంది ఎల్లావేళలా అందుబాటులో ఉంటారని యూనియన్ బ్యాంక్ యాదగిరిగుట్ట బ్రాంచ్ మేనేజర్ యం.సత్తయ్య తెలిపారు. దేవస్థానం కౌంటర్‌లో పనిచేసే మెరుగు బాలకృష్ణ ఇటీవలే మరణించారు. వారికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ చేయించడంతో సహజ మరణం వల్ల మరణించినందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి పది లక్షల ఇన్సూరెన్స్ మంజూరీ చేయించడం జరిగింది. అలాగే ప్రధాన మంత్రి జీవన్ సురక్ష స్కీం ద్వారా రెండు లక్షలు మంజూరి చేయించి మొత్తం 12 లక్షల చెక్‌లను మృతుని తల్లి మెరుగు పుష్పకు గురువారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఖాతాదారులందరూ ఈ ఇన్సూరెన్సెస్ స్కీముని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీం సేవింగ్స్ అకౌంట్ హోల్డర్స్‌కి ఎల్ఐసి భాగస్వామ్యంతో అందిస్తుందన్నారు. ఈ స్కీం ప్రకారం ప్రతి సేవింగ్ అకౌంట్ హోల్డర్ సంవత్సరానికి 1519 రూపాయలు చెల్లించినట్లయితే సహజ మరణానికి 10 లక్షల వరకి ఇన్సూరెన్స్ ఉంటుందని వివరించారు. జివన్ సురక్ష స్కీం ద్వార 436 ప్రతి ఏడాది చేల్లిస్తే సహజ మరణంకు 2 లక్షలు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌లలో తక్కువ వడ్డి రేటుతో అగ్రి గోల్డ్ లోన్‌లను అందిస్తున్నామన్నారు. చేతి వృత్తుల వారికి ఆర్థిక స్వవలాంభన కోరకు రుణాలను అందిస్తున్నామన్నారు. అతి తక్కువ వడ్డి రేటు తో గృహ రుణాలు, కారు కోనుగోలు రుణాలను త్వరతగతిన లోన్ ప్రాసేస్ చేసి అందిస్తామన్నారు. చిన్న బిజినెస్‌లు ఉన్న వారికి ముద్ర రుణాలు మహిళలకి నారీశక్తి రుణాలు కూడా ఇస్తున్నామన్నారు. ఇప్పటికే యాదగిరి గుట్ట బ్రాంచ్ ద్వారా పెద్ద మొత్తంలో ముద్ర రుణాలు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పవన్, క్యాషియర్ సురేష్, సిబ్బంది ఇంద్రజ, సురేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# దళిత సమస్యలు పరిష్కారమే నా లక్ష్యం

### పెరిక ముని కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా నన్ను నియమించినటువంటి బిజెపి జిల్లా అధ్యక్షులు డా॥ నాగం వర్షిత్ రెడ్డికి నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులకు దళిత మోర్చా నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దళిత సమస్యల పైన.. బిజెపి ఎస్సీ మోర్చా ప్రత్యేక కార్యచరణ ప్రకటించి ముందుకు పోతామని దళితులకు ఎలాంటి సమస్య లు వచ్చిన నిత్యం అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో మమేకమై ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్పూర్తితో ప్రజా పోరాటాల దిశగా బిజెపి ఎస్సీ మోర్చా పనిచేస్తుందని తెలిపారు. పార్టీకి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ దళిత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని దళితులకు ఎలాంటి ఆపదలో ఉన్న వారి కోసం నల్లగొండ జిల్లా బిజెపి కార్యాలయం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అర్ధరాత్రి అయిన సమయంతో సంబంధం లేకుండా బిజెపి కార్యాలయాన్ని సంప్రదించాలని మీకోసం బిజెపి ఎస్సీ మోర్చా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. త్వరలోనే దళితమోర్చా జిల్లా అధ్యక్షునిగా జిల్లా పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి.. నూతన ఎస్సీ మోర్చా జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తానని తెలిపారు. దళిత కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని.. దళిత సమస్యల కృషికి ఎప్పుడుముందుంటామని త్వరలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి..పార్టీ బలోపేతం చేయడానికి నా వంతుగా ప్రయత్నం చేస్తానని... పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో ఉంటూ పార్టీ ఇచ్చినటువంటి ప్రతి కార్యాచరణను ప్రజల్లోకి తీసుకుపోతానని.. తెలిపారు. నిత్యం దళిత సామాజిక వర్గాన్ని చైతన్య పరుస్తూ... అంత్యోదయ సిద్ధాంతమే బిజెపి సిద్ధాంతం అని దళితులను.. అణగారిన వర్గాలకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి దళితులకు అందే వరకు భారతీయ జనతా దళిత మోర్చా కృషి చేస్తుందని తెలిపారు. నాపై ఎంతో నమ్మకం విశ్వాసంతో నాకు ఈ బాధ్యత అప్పజెప్పిన బీజేపీ పార్టీ పెద్దలందరికీ ధన్యవాదములు తెలుపుతున్నాను అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నూతన దళిత మోర్చా కమిటీ త్వరలోనే ప్రకటిస్తామని.. నల్లగొండ జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా నిరంతరం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందని తెలిపారు.

### తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమీటి

# రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా వడ్డేబోయిన శ్రీధర్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రజక సంఘాల సమన్వయ కమీటి రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా వడ్డేబోయిన శ్రీధర్‌ను నియమిస్తు రజక సంఘాల సమన్వయ కమీటి చైర్మన్ బస్వరాజు శంకర్ ఉత్తర్వులను జారీ చేసారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాటలాడుతు తన పై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చిన చైర్మన్‌కు ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు.ఈ సందర్భంగా రజకుల అభ్యున్నతి కోసం,రజకుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెల్పారు.తన నియామకంనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతులు తెల్పారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో దివంగత వైఎస్ రాజాశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. అనంతరం పట్టణ ప్రజలకు, భక్తులకు అన్నధానం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్లోజు వెంకటేష్ మాట్లాడుతూ దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేశారన్నారు. గత 20ఏళ్ళుగా వైఎస్ఆర్ పేరు మీద శాశ్వత కళ్యాణం, హెూమం నిర్వహిస్తున్నట్లు వెల్లఢించారు. ఆయన ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. స్వర్గీయ డాక్టర్ వై యస్ రాజశేఖర రెడ్డి 75 వ జయంతి సందర్భంగా వారికి నివాళిలు. ఆరోగ్య శ్రీ, 108, పేద విద్యార్థులకు ఫీజు రీ ఎమ్బ్రరిసిమెంట్, పేద రైతుల పక్షపాతి వై.ఎస్.ఆర్. ఈ కార్యక్రమంలో రాజు, సతీష్ బట్, నరేష్, యాదగిరి, ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** మంత్రి క్యాంపు కార్యాలయంలో డా॥ వైఎస్ఆర్ 75వ జయంతి



సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, డీసీబీసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి, మాజి జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పలు వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి



చెన్నారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి,మాజీ సర్పంచ్ లు మాధగోని రాజేష్ గౌడ్,జక్కల శ్రీను, మేడి యాదయ్య, జంగిలి నాగరాజు, మాదగోని దేవలోకం బండారు మల్లేష్, జిట్టగోని సైదులు,కాటం వెంకన్న,బొల్లం మహేష్, దండు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** దివంగత నేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి



75వ జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత వైయస్సార్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేసు రాములు గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మట్టిపల్లి సురేష్, మండల యువజన నాయకులు వేల్పుల ఉదయ్ యాదవ్, తొణుకునూరి మధు గౌడ్,షేక్ పాషా, పంతంగి దశరథ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** రైతుల పక్షపాతిగా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వైఎస్



రాజశేఖర్ రెడ్డి అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా మండలంలోని గూడూరు టోల్‌గేట్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు అమలు చేసింది వైఎస్ఆర్ అన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పెర్కొన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన మార్గంలో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,నాయకులు సందిగారి బస్వయ్య, టంటం లక్ష్మయ్య,ఆగమయ్య గౌడ్,చెరకు అచ్చయ్య గౌడ్,పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,దండెం ప్రభాకర్,పంజాల వెంకటేష్ గౌడ్,బెండ ప్రవీన్, సాయల వేణు,నరేష్,టంటం రఘు,పంజాల శ్రీనివాస్ గౌడ్,యువజన నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి,బద్దం వాసుదేవ రెడ్డి,రామ్ కొండల్,ఉప్పలాంచి శ్రీకాంత్, సదానంద్ గౌడ్,దూడాల మధు గౌడ్,రాజేందర్ నాయక్,రొడ్డ శ్రీనివాస్, బింగి శ్రీనివాస్, సోమ శివకుమార్,రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భువనగిరి :** దివంగత ముఖ్యమంత్రి డా॥వై యస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న అయన విగ్రహనికి డిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్ ఆద్వర్యంలో ఘనంగా నివాళ్ళులు అర్పించారు.ఈ సందర్భంగా తంగళ్లపల్లి రవి కుమార్ మాటలాడుతు ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డా॥వై యస్ ఆర్ జలయజ్ఞం పేరిట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను సశ్యస్యామలంగా మార్చిన ఘనత అయనకే దక్కుతుంది అని కోనియాడినారు.పేదలకు మెరుగైన వైద్యం కోసం "ఆరోగ్య శ్రీ"పథకంను దేశంలోనే మొట్టమొదటి సారిగ ప్రవేశ పెట్టి ప్రజల హృదయాలలో నిలిచిన గొప్ప ప్రజా నాయకుడు అని కొనియాడినారు.వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన అవసరం నేటి కాంగ్రేస్ ప్రభుత్వంపైన ఉన్నదని అన్నారు.

**భువనగిరి :** భారతదేశం చరిత్రలోనే మొదటి సారిగా పేదల కోసం "ఆరోగ్య



శ్రీ"పథకంను తీసుకువచ్చిన గొప్ప నాయకుడు డా॥వై యస్ ఆర్ అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.డా॥వైయస్ ఆర్ జయంతి సందర్భంగా భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని విద్యా నగర్ కానీలోని అయన విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కుంభం పాల్గోని మాటలాడుతు పేదల గుండె చప్పుడు వై యస్ ఆర్ అని కొనియాడినారు.జలయజ్ఞం పథకంతో రైతులకు దగ్గరైన నాయకుడు అని,ఫీజు రియంబర్సియెంట్ ఇచ్చి విద్యార్దుల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నతుడు వై యస్ ఆర్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలుగా అబివృద్ధి పథంలో నడిపిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,తంగళ్లపల్లి రవికుమార్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,మాజీ కౌన్సిలర్ భాషబోయిన రాజేష్,పిట్టల బాలరాజు, మాజీ పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,చుక్క స్వామి, ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** సోమవారం నాడు ఎపి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్



రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని బంగారుగడ్డ నందు వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.



**కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఊట్కూరి వేమన్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబెలెన్సులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయ న్నారు. ఫీజు రియంబర్సమెంట్ పథకం ద్వారా వేల మంది ప్రయోజకులయ్యారని, కాంగ్రెస్ పార్టీలో రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, గంధం సురేష్, మాజీ ఎంపిటిసిలు జగన్ నాయక్, లాలూ నాయక్, శంకర్ గౌడ్, జగదీష్, సుక్య నాయక్, మధు నాయక్, వరికుప్పల శ్రీనివాస్, భీమ్ సింగ్ నాయక్, మల్లయ్య, ఇస్లావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి అధికారులతో సమావేశం అయిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి బస్టాండ్‌కు అన్ని బస్‌లు తప్పనిసరిగా రావాలని ఆర్టీసి అధికారులతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసి అధికారులు భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో ఎమ్మెల్యేతో సమావేశం అయినారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే భువనగిరి నియోజక వర్గంలో ని దాదాపుగా 30 రూట్లల్లో నూతన బస్ సర్వీసులను ప్రారంబించాలని అధికారులను కోరారు. వివిధ గ్రామాలకు ప్రస్తుతం నడుస్తున్న బస్‌లతో పాటు ఆదనంగా ట్రాప్‌లను నడపాలని, భువనగిరి మీదగా హైద్రాబాద్ వైపు, వరంగల్ వైపు పోవు బస్సులను రాత్రి 7 గంటల తరువాత, బీబీనగర్ ఎయిమ్స్ దగ్గర మరియు భువనగిరి బస్టాండ్‌కు వచ్చి పోవాలని చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఉప్పల్, సికింద్రబాద్, దిల్‌సుక్ నగర్, నల్లగొండ, యాదగిరిగుట్ట డిపో మేనేజర్లతో మరియు నల్లగొండ రిజినల్ మేనేజర్ పాల్గోన్నారు.

# స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ముట్టడిలో పాల్గోన్న పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆద్వర్యంలో జరిగిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ముట్టడి కార్యక్రమములో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాటలాడుతు మోగా డీఎస్సీ ద్వా 25వేల పోస్టులు భర్తి చేయాలని, పరీక్షలకు రెండు నెలల గడువు ఇవ్వాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50లక్షల ఉద్యోగాలను భర్తి చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో నీలం వెంకటేశ్, పగిళ్ళ సతీష్, ప్రీతం కుమార్, నిఖిల్, స్వామి పాల్గోన్నారు. ఈ ముట్టడి సందర్బంగా పోలీసులు ఆరెస్టు చేయడం జరిగినది.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

## వీరమల్ల రాజు గౌడ్

మర్రిగూడ మేజర్ న్యూస్ః రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని కిసాన్ మోర్చా గట్టుప్పల్ మండల అధ్యక్షుడు వీరమల్ల రాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన భాజాపా నాయకులతో కలిసి డిప్యూటీ తహసిల్దార్



మదర్ హుస్సేన్‌కి వినతిపత్రం అందజేశారు. కొన్ని ఫర్టిలైజర్ షాపులు ఆమాయకమైన రైతులను ఆసరగా చేసుకొని నకిలీ విత్తనాలు అమ్మే వారిపై ఉకుపాదం మోపాలన్నారు. రైతులకు రెండు లక్షలు వడ్డీతో సహా రుణమాఫీ చేయాలన్నారు. వానాకాల సీజన్ రైతులకు ఎకరానికి 7500 చొప్పున అందించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతుల వ్యవసాయ పెట్టుబడులకు ఇస్తున్న డబ్బులు హెకార్టుకు 10,500 రైతుల ఖాతాల జమచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్‌భీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. రైతులకు 24 గంటలు కరెంటు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధుసూధన్, దుర్గయ్య, ఎల్లప్ప, శ్రావణ్, సుధాకర్, పాండు, శ్రీను, శ్రీశైలం, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలి

## మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పులికంటి సుధాకర్



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః దేవరకొండ నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువ శాతం ఉన్న దేవరకొండ ప్రాంతానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఎస్ఎల్‌బిసి పూర్తి కావాలన్న బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని నేరడుగొమ్ము మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పులికంటి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గంలో గిరిజన తెగలకు చెందిన కోయ సామాజిక వర్గానికి చెందిన, లంబాడి సామాజిక వర్గానికి చెందిన గిరజనులు ఎక్కువ శాతం ఉన్నారు. కావున లంబాడి సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కి రాబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజాసేవకుడిగా పనిచేసి మాజీ ఎమ్మెల్యేగా నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన బాలునాయక్ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకుడిగా పనిచేస్తున్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని నేరడుగొమ్ము మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పులికంటి సుధాకర్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

# గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌గా బెల్లయ్య నాయక్

## ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల హర్షం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌గా బెల్లయ్య నాయక్ నియమితులయ్యారు. ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు, రాజనర్సింహ, సీతక్క, తుమ్మల నాగేశ్వర రావు, కృష్ణారావులకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు భూక్యా కోట్యా నాయక్ తదితరులు బెల్లయ్య నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ఇస్లాం మత విభాగం పట్టణ ఉపాధ్యక్షుడు

# షేక్ అల్లీ జన్మదిన వేడుకలు



కోదాడ, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఇస్లాం మత విభాగం పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ అల్లీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వేడుకల్లో ఎండి ఖాజా ఎజాసొద్దీన్, జహీర్, భాజాన్, ముస్తఫా, జానీబాబా, బసవయ్య, నసీర్, షఫీ, హలీం, అహ్మద్, రఫీ, దాదావలి, మజహర్ పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను నివారించాలి



మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ ఎక్సైజ్ పరిధిలో హోల్‌సేల్ వైన్ షాపులను నిర్వహిస్తూ బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్స్‌లపై చర్యలు తీసుకోవాలని విద్యార్ధుల రాజకీయ పార్టీ ( వి ఆర్ పి) జిల్లా ఇంచార్జ్ ఎడ్ల నరేష్ స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒ పక్క బెల్లు షాపులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇంకా విచ్చలవిడిగా బెల్టుషాపులకు మద్యం సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. బెల్ట్ షాపులు వద్దన తర్వాత హోల్‌సేల్ షాపులు ఎందుకని ప్రశ్నించారు. జోరుగాల కల్తీ జరుగుతున్న పట్టించుకునే వారే లేరన్నారు. వైన్ షాపులో వాటర్ బాటిల్స్ పెట్టి మద్యాన్ని కల్తీ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో యువత మద్యానికి బానిసై తమ జీవితాలను కోల్పోవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్లకు కూడా మద్యం విక్రయించడం, బెల్టు షాపుల నిర్వహణ జోరుగా కొనసాగుతుండపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ పి మండల ఇంచార్జీ కోమటి అనిల్, యువజన విభాగం మున్సిపల్ అధ్యక్షుడు జంపాల సాయి, కోశాధికారి బుంగపట్ల నవీన్, సిహెచ్ రాకేష్, ఎన్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైకి సన్మానం

గుండాల మేజర్ న్యూస్ః రాచకొండ కమీషనరేట్ పరిదిలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పురగిరి క్షత్రియ కులస్తులు, ఆత్మీయులు శ్రీ దొంగరి యాకన్న ఇటీవలే జరిగిన ఎస్సై పోలీస్ బదిలీలో భాగంగా మేడిపల్లి పిఎస్‌కు బదిలీ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాస్ శాలువాతో సత్కరించి మాట్లాడుతూ వారి యొక్క సేవలు గుండాల మండలానికి చిరస్మరణీయం అని అన్నారు. వారితో పాటు తాండ్ర శోభన్, సింగారం నర్సింహ్మా, ఉపలయ్య, సోమన్న, సత్తయ్య, పాల్గొన్నారు.

## గుండాల-నూనెగూడం వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తామన్న

# ఎన్నికల హామీని అమలుచేయాలి

## సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల మేజర్ న్యూస్ః గుండాల-నూనెగూడం వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తామన్న ఎన్నికల హామీని అమలుచేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పోరుయాత్రలో భాగంగా ధ్వంసమైన బ్రిడ్జిని సీపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ ఇటీవల పది రోజుల పాటు కురిసన భారీ వర్షాలు, వరదల వల్ల బ్రిడ్జికి గండి పడిన సందర్భంగా ప్రజా పోరాటాల ఫలితంగా అప్పటి ప్రభుత్వం తాత్కాలిక మరమ్మత్తులు చేసి వదిలివేసిందని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే గుండాల నూనెగూడెం గ్రామాల మధ్య ఉన్న వారుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని లేని ఉడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్, బాలయ్య, యాకన్న, లింగయ్య సోమయ్య పాల్గొన్నారు.

# భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

తుర్కపల్లి మేజర్ న్యూస్ః తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామం సర్వే నెం. 90,91,92 లలో ఉన్న భూమి 2014 సం.లో బిళ్ల యమున అనే వ్యక్తి దగ్గర సుమారు 100 మంది 120 గజాల చొప్పున ఫ్లాట్స్ కొనడం జరిగిందని, అట్టి ఫ్లాట్లను యాదగిరిగుట్ట సబ్‌రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నామని బాధితులు తెలిపారు. అదే భూమిని 2 సం.రాల క్రితం వేరే వ్యక్తులకు విక్రయించి వారికి అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారు కోన్న ఫ్లాట్లలో కడీలు నాటడం జరిగిందని, వాటిని కొందరు చదును చేసి ఫ్లాట్లను ఆక్రమిస్తున్నారని అధికారులు వారికి న్యాయం చేయాలని విన్నవించుకుంటున్నారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులలో ఎస్ రాములు, పండరి చారి, కే అంజయ్య, శైలజ రాణి, శ్వేత, గజానంద స్వామి, సుశాంత్, ధనరాజ్ శ్రీధర్, ప్రవీణ్, రమేష్, తదితరులు ఉన్నారు.

# వైయస్సార్‌కు నివాళులు




మోత్కూర్, మేజర్‌న్యూస్ ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకట్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొణతం నరేందర్ రెడ్డి, నాయకులు చేతరాశి వీరస్వామి, ఎండి సమీర్, గుండు శ్రీను పాల్గొన్నారు.
**మునగాల :** మండల పరిధిలోని కలకోవలో మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల నాయకులు మండవ చంద్రయ్య వైఎస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గుజ్జర్లపూడి అనసూయమ్మ మృతి బాధాకరం



నడిగూడేం, మేజర్‌న్యూస్ : గుజ్జర్ల పూడి అనసూయమ్మ మృతి బాధాకరం అని నడిగూడేం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకట్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్‌లు అన్నారు. సోమవారం మండలంలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి అర్జునరావ్ మాతృమూర్తి అనసూమయ్మ మృతి చెందిన సమాచారం తెలుసుకొని కేశవాపురం వెళ్ళి మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుబూతి ని వ్యక్తం చేసారు.ఈకార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్,పిఏసిఎస్ ఛైర్మన్ గోసుల రాజేష్, నాయకులు రామిని విజయ్ వర్ధన్ రెడ్డి,పాలడుగు ప్రసాద్,గుర్రం నీలిమా గాంధీ, తుమ్మల సుబ్బారావు,కటికల పుల్లయ్య,అనంతుల ఉపేందర్, ప్రవీణ్, సోమయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## టి.యస్.యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ల వెంకటేశం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం వెంటనే మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం డిమాండ్ చేశారు. సోమవారం శాలిగౌరారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, ప్రమోషన్లు సమర్ధవంతంగా, వేగంగా విద్యా



సంవత్సరం ప్రారంభంలోనే జరిపించినందుకు ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్కావెంజర్ సర్వీస్ పర్సన్ లేక శుభ్రత కొరవడిందని గర్భ పంచాయతీలు, ప్రభుత్వ పాఠశాల శుభ్రతను పట్టించుకోవటం లేదని పాఠశాలలు ప్రారంభమైన ఒక నెల కావస్తున్నందున ప్రతి పాఠశాలకి సర్వీస్ పర్సన్ లేదా స్కావెంజర్ తక్షణమే నియమించాలని కోరారు. కస్తుర్బా పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్‌టిలకు మినిమం బేసిక్‌పే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూధన్ రెడ్డి, జిల్లా నాయకులు పుట్ట రాములు, జిల్లా స్టడీ సర్కిల్ కమిటీ కన్వీనర్ రాగి రాకేష్ కుమార్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మహమ్మద్ ర ఫీ, పి. జయసాగర్, అల్లం శంకర్, కడేరు రవి కుమార్, చంద్రశేఖర్, గోవర్ధన్, రాములు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠరథం బహూకరణ



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ సంగిశెట్టి వెంకటేష్ తండ్రి సంగిశెట్టి రాములు జ్ఞాపకార్థం 2లక్షల30 వేల రూపాయల వైకుంఠరథాన్ని గ్రామస్థుల సమక్షంలో గ్రామానికి అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఔదార్యం మంచి లక్షణం,దానం గొప్ప గుణం,త్యాగం సాటిలేని గుణమని, చరిత్రలో కొంతమంది ఈ గుణం కలిగి ఉంటారిని తమ తండ్రిగారు చెప్పావారని అన్నారు. గ్రామస్థులు ఈ వాహణాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమల శ్రీనివాస్, గుమ్మడి మహేందర్‌రెడ్డి, మడిగె నర్సింహులు, రంగాపురం స్వామి, ఈరేకార్ నాగరాజు, బండి భానుప్రసాద్, బొమ్మ కళ్యాణ్, బొద్దుల రాములు, సిరిపాక మల్లేష్, మోటి బీరప్ప, దూసరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీలో విద్యార్థి నాయకుని ఎన్నిక

## గాంధీజీలో విద్యార్థి నాయకుని ప్రమాణ స్వీకార మహోత్సవం

## హాజరైన స్థానిక ఎస్సై ఉప్పు సురేష్

చండూర్ మేజర్ న్యూస్ః గాంధీజీ ఇంట్లీష్ మీడియం స్కూల్లో సోమవారం రోజు ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై ఉప్పు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. గత శనివారం రోజు పాఠశాలలో నిర్వహించిన ఎన్నికలలో విద్యార్థులు , ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికలలో అత్యధిక ఓట్లు సాధించిన వట్టి రాకేష్, ఎస్ పి ఎల్ గా ఎన్. హన్సిక, డి ప్యూటీ ఎస్‌పిఎల్‌గా జె. నిఖిత , సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా యు. రేణుక, ఇంగ్లీష్ భాషా విభాగం కార్యదర్శిగా ఆర్ అలకనంద ప్రధాన కార్యదర్శిగా బి. ఐశ్వర్య, క్రీడీ విభాగం కార్యదర్శిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. వీరిచేత ఎస్ఐ ఉప్పు సురేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్నికలపై అవగాహన, పరిపాలన జ్ఞానం అందించడం పట్ల గాంధీజీ స్కూల్ యాజమాన్యంను, కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయని, విద్యార్థులలో నైతిక విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ చెరుపల్లి రామయ్య, ఏ ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐఎస్ఎఫ్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ నియోజకవర్గం వెనకబడిన ప్రాంతం ఈ ప్రాంతంలో పేద విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. వారికి మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల, సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లమల్ల ఆంజ నేయులు ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో సమస్యలకు నిలయాలుగా మారాయని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆరోపించారు. పాఠశాలల్లో మంచినీరు. మరుగుదొడ్లు, బెంచీలు సరిపడా లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేరని, వంటగదులు, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ అన్ని పాఠశాలల్లో కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు, నాన్‌టీచింగ్ పోస్టులు వెంటన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా కోశాధికారి గాదెపాక సూర్యతేజ, అన్నపాక అనిల్, శ్రీరాము తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం వద్ద సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి

## - ప్రమోద్

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాల్ పరిధిలోని హైవే వద్ద ఉన్న కేంద్రీయ విద్యాలయం వద్ద సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని,ప్రమాదాలు నివారించాలని కోరుతు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగేకు మరియు స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ ఆద్వర్యంలో వినతి పత్రంను ఇచ్చారు.అనంతరం ప్రమోద్ కుమార్ మాటలాడుతు ఈ విద్యాలయం హైవే ప్రక్కన ఉండడం,నిరంతరం వేహికిల్స్ రద్దీ ఉండడంతో విద్యార్దులకు కాని అక్కడి పోవు టీచర్లకు గాని,విద్యార్దుల తల్లిదండ్రులకు గాని ప్రమాదాలు జరిగే అవకాశం కలదని తెల్పారు.ప్రమాదాలు జరగగకుండ ఉండాలంటే సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైన కలదని తెల్పారు.ఈ సందర్బంగా వారు ట్రాపిక్ మరియు రోడ్లు భవనాల శాఖ అధికారులతో మాటలాడి సమస్యను పరిష్కరిస్తాం అని తెల్పినారని ప్రమోద్ కుమార్ తెల్పారు.ఈ కార్యక్రమములో టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ,జిల్లా కార్యదర్శి ఎండి మజార్,ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్,ఏడుమేకల మహేష్,సురపంగ చందు,భువనగిరి సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,పేరెంట్ కమీటి సభ్యులు శంకర్,చల్లగురుగుల రఘుబాబు,తదితరులు పాల్గోన్నారు.



# పోలీస్ గ్రీవెన్స్‌డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి



నల్గొండ జిల్లా బ్యూరోః ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విబేధాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.

# ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదంలు

## – మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్



భువనగిరి మేజర్‌న్యూస్ఃగత భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిజెపి అభ్యర్థిగా తనకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదంలు తెల్పినారు మాజీ భువనగిరి ఎంపి బూర నర్సయ్య గౌడ్.భువనగిరి పట్టణంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశం భువనగిరి మరియు ఆలేరు నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు సమావేశంనకు వచ్చినారు.ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్య పాల్గొని మాటలాడుతు గత భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదంలు తెల్పారు.పార్టీ గెటుపు కోసం కఅషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదంలు తెల్పారు.రాబోవు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్, పార్లమెంట్ ప్రాబరి పాపారావు,భువనగిరి ఆసెంబ్లీ ప్రభారి సాంబయ్య, పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి,ఆసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ,ఆలేరు ఆసెంబ్లీ కన్వీనర్ శీను నారాయణరెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్,జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా,ఏన్నం శివ,ఉట్కూర్ అశోక్ పాల్గోన్నారు.

# ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్)ః వైయస్ఆర్ 75 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలులు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేద ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్‌రెడ్డి నర్సింహ్మా, మండల నాయకులు అందెనరేష్, ఉప్పల నాగరాజు, జక్కిడి బాల్‌రెడ్డి, మోఘరెడ్డి, బాలు నాయక్, శ్రీనివాస్, గౌస్ పాషా, తదితరులు పాల్గోన్నారు.

# పంతులు ప్రసాద్ సార్ పాలెం బడిలోనే ఉండాలి





హాలియా, మేజర్‌న్యూస్ : ఇటీవల జూలై ఒకటవ తారీఖున సాధారణ ఉపాధ్యాయ బదిలీలలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాలెం ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామడుగుకు, ఉపాధ్యాయులు కన్నెబోయిన వెంకన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేములపల్లికి, బదిలీపై వెళ్లిన సందర్భంగా నూతన ప్రధానోపాధ్యాయులు కాలం కృపాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు నూతనంగా వచ్చినటువంటి పాఠశాల సిబ్బంది ఈ ఇద్దరు ఉపాధ్యాయులను, పాఠశాలలో డిప్యూటేషన్ పై వర్క్ చేసిన సోమగాని శ్రీనివాస్ ని ఇటీవల పదవీ విరమణ పొందినటువంటి అంగన్వాడీ టీచర్ కే.జయమ్మని, పూల మాలలతో, శాలువాలతో, స్వీట్స్ తినిపిస్తూ, చాలా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చలమారెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముడుసు ప్రకాష్ మాట్లాడుతూ, 12 సంవత్సరాలు ఈ పాఠశాలలో విద్యా బోదన చేసి ఎంతోమంది విద్యార్థులు విద్యార్థులను తీర్చిదిద్ది, చాలామంది విద్యార్థులను గురుకుల పాఠశాలలకు పంపించి, పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రగతి పదంలో నడిపినటువంటి ఇద్దరు ఉపాధ్యాయులను మెచ్చు కున్నారు. గ్రామంలోని పెద్దలు, విద్యా అభిమానులు, యువకులు మాట్లాడుతూ, ఇంగ్లీష్ మీడియంలో చక్కని విద్యని అందించి మా విద్యార్థుల భావి భవిష్యత్తును తీర్చిదిద్దినటువంటి ఉపాధ్యాయులు వెళుతున్న సందర్భంగా మాకు మా కుటుంబంలోని సభ్యులు ఎక్కడికో వెళుతున్నట్టుగా చాలా బాధగా ఉన్నట్లు చెప్పినారు. అదేవిధంగా మీరు వెళ్లినటువంటి నూతన పాఠశాలల్లో కూడా ఇలాంటి విద్యను అందించాలని కోరినారు. ఇక్కడ నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు కూడా ఆ విధంగా ఈ పాఠశాలలో బోధించాలని కోరినారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు కొన్ని బహుమతులను, స్వీట్స్ బిస్కెట్స్ ను పంచినారు. ఈ సందర్భంలో విద్యార్థులు కంటతడి పెడుతూ, బాధా హృదయంతో మా సార్లు వెళ్లొద్దని బ్రతిమిలాడుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కాట్నం రామలింగమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ బిళ్ళ కంటి లక్ష్మమ్మ శ్రీనివాస్, జక్కల శ్రీనివాస్, మండల సమైక్య అధ్యక్షురాలు గడ్డమీద విజయలక్ష్మి, సిసి మద్దెల సైదయ్య, యూత్ లీడర్ సాయి, పి.శ్రీనివాస్, కవిత, అందుగుల యాదగిరి, జిల్లా శేఖర్, మామిడి రవి, జిల్లా హరిబాబు, కోటేష్, రావుల మల్లయ్య, జక్కల రమేష్, గిరి, బ్రహ్మచారి, సతీష్, కాశయ్య, జానయ్య, శ్రీనివాస్, రేణుక, ఉపాధ్యాయులు జి.పుష్పలత జి.గ్రేస్ రమోల, పెద్దలు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కలు పంపిణీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో సునీత ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి మొక్కను నాటి సంరక్షించాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శర్మ, కారోబార్ శం, ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



మునుగోడు, మేజర్‌న్యూస్ : కౌలు రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. సోమవారం మునుగోడు మండల పరిధిలోని కల్వలపల్లి, గూడపూర్, కొరటికల్ గ్రామాలలో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు. సర్వే ప్రతినిధి బృందానికి కౌలు రైతుల సమస్యలు వివరించారు. కౌలు రైతులకు పంట రుణాలు, రైతుబంధు, రుణమాఫీ, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే అందజేయాలని సర్వే బృందానికి వివరించారు. కౌలుకు సంబంధించినది ఒక ఎకరాకు 8000 నుండి12000 వరకు కౌలు చెల్లిస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో30 నుండి 60 మంది కౌలు రైతులు వ్యవసాయం మీద ఆధారపడిజీవిస్తున్నారని అన్నారు. వీరికి ప్రభుత్వ నుండి పంట రుణాలు అందడం లేదని, ప్రైవేటు అప్పుల మీదనేఆధారపడివ్యవసాయని సాగు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సాగర్ల మల్లేష్, శివర్ల వీరమల్లు, ఒంటె పాకఅయోధ్య,అనిల్ కుమార్, అమరేందర్ రెడ్డి, మదార్, సైదులు, శంకరయ్య, యాదయ్య, పగడాల కాంతయ్య, బి.యాదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో సినీనటీ మంచు లక్ష్మి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి పంచ నారసింహుల ఆలయాన్ని సోమవారం ఉదయం శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో సినీనటి మంచు లక్ష్మీ పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలోని స్వయభూమూర్తుల దర్శనముతరువాతఆలయ అర్చకుల వేద ఆశీర్వచనం అందచేసారు. ఆలయ ఈవో భాస్కర్ రావు స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు. దర్శనం తదుపరి కొండ కింద ఆలయ సంస్కృత పాఠశాలను ఆలయ ఈవో భాస్కర్ రావుతో కలసి సందర్శించి, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. సంస్కృత పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు నూతన హాస్టల్ భవనం నిర్మిస్తామని సినీనటీ మంచు లక్ష్మీ తెలిపినట్లు ఆలయ ఈవో పేర్కొన్నారు.

# సామినేని వెంకటేశ్వర్లు కుటుంబానికి ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ



కోదాడ, మేజర్ న్యూస్ : తమ్మరలో ఇటీవల మృతి చెందిన సామినేని వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పద్మావతి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మునిసిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, రమేష్, కౌన్సిలర్ సామినేని నరేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.